# శ్రీ ఆది శంకరాచార్యుల వారి

# ఆత్మబోధ




పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

1. **శ్లో**: తపోభిక్షీణ పాపానాం శాంతానాం వీతరాగిణాం|
ముముక్షూణాం అపేక్ష్యో2యం ఆత్మబోధో2విధీయతే ||

**భావం:-** తపస్సు చేత పాపాలను నశింపజేసుకొని, రాగద్వేషాలను విడిచిపెట్టి, శాంతించిన మనస్సుతోనున్న మోక్షాపేక్షగలవారి కొరకు ఆత్మబోధ చెప్పబడుతున్నది.

2. **శ్లో**: బోధోన్య సాధనే భ్యోహి | సాక్షాన్మోక్షైక సాధనం|
పాకస్య వహ్ని వత్ జ్ఞానం వినా మోక్షో నసి ధ్యతి ||

**భావం:-** ఇతర సాధనలన్నిటికన్న మోక్షాన్ని పొందటానికి సాక్షాత్ సాధనం - ఏకైక సాధనం జ్ఞానమే. వంట చేయటానికి నిప్పు ఎలాగో అలాగే జ్ఞానం లేనిదే మోక్షం లేదు.

3. **శ్లో**: అవిరోధి తయా కర్మ | నా విద్యాం వినివర్తయేత్ |
విద్యా విద్యాం నిహంత్యేవ | తెనస్తిమిర సంఘువత్ ||

**భావం:-** పరస్పర విరుద్ధమైనవి కాదు గనుక కర్మ అజ్ఞానాన్ని నశింపజేయలేదు. వెలుగు చీకటిని పారద్రోలినట్లు జ్ఞానం మాత్రమే అజ్ఞానాన్ని పారద్రోలగలదు.


Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

4. **శ్లో**: పరిచ్ఛిన్న ఇవా జ్ఞానాత్ | తన్నా శేసతి కేవలం |

స్వయం ప్రకాశ తేహ్యాత్మా | మేఘా పాయేంశు మానివ ||

**భావం:-** ఆత్మ అజ్ఞానం వల్ల పరిమితమైనట్లు కనిపిస్తుంది. అజ్ఞానం నశిస్తే మేఘాలు తొలగిన సూర్యునిలాగా ఆత్మ స్వయంగా తనకు తానుగా ప్రకాశిస్తుంది.

5. **శ్లో**: అజ్ఞాన కలుషం జీవం | జ్ఞానాభ్యాసాద్వినిర్మలం ||

కృత్వాజ్ఞానం స్వయం నశ్యేత్ | జలం కతక రేణువత్ ||

**భావం:-** అజ్ఞానం వల్ల మలినమైన జీవుడు జ్ఞానాభ్యాసంతో నిర్మలుడౌతున్నాడు. ఆ తర్వాత మురికి నీటిని శుద్ధం చేసిన చిల్లగింజ గంధం మురికితో పాటు తాను కూడా తొలగిపోయినట్లు ఈ జ్ఞానాభ్యాసం కూడా తొలగిపోతుంది.

6. **శ్లో**: సంసారో స్వప్న తుల్యోహి | రాగ ద్వేషాది సంకులః |

సకాలే సత్యవద్భాతి | ప్రబోధే2సత్య వద్భవేత్ ||

**భావం:-** ఈ జగత్తంతా రాగద్వేషాలతో కూడుకొనియున్నది. నిజంగా ఈ జగత్తు స్వప్నం వంటిదే. కల కంటున్నంతసేపు కలలోని విషయాలన్నీ సత్యంగా అనిపిస్తాయి. మేలుకోగానే అవి అన్నీ అబద్ధమే.

**7. శ్లో**: తావత్సత్యం జగద్భాతి | శుక్తి కారజతం యధా |

యావన్న జ్ఞాయతే బ్రహ్మ | సర్వాధిష్టాన మద్వయం ||

**భావం:-** సమస్త సృష్టికి ఆధారమైన ఏకమైన బ్రహ్మమును తెలుసుకోనంత వరకు సూర్యరశ్మి కారణంగా ముత్యపుచిప్ప వెండిలాగ భ్రమగొల్పుతున్నట్లు ఈ జగత్తు సత్యమనే భ్రమ కలిగిస్తూనే ఉంటుంది.

**8. శ్లో**: ఉపాదానే2 ఖిలాధారే | జగంటి పరమేశ్వరే |

సర్గస్థితిలయాన్ యాంతి | బుద్బుధా నీవవారిణి ||

**భావం:-** నీటియందు బుడగలు పుట్టి, కొంతసేపు ఉండి ఆ నీటిలోనే కలసిపోయినట్లు సర్వానికి ఆధారము, అధిష్టానము అయిన పరమాత్మ యందు ఈ జగత్తు పుట్టి, కొంత కాలం ఉండి ఆ పరమాత్మలోనే కలసిపోతున్నది.

**9. శ్లో**: సచ్చిదాత్మన్యనుస్యూతే | నిత్యే విష్ణౌ ప్రకల్పితాః |

వ్యక్తయో వివిధాస్సర్వాః | హాటకే కతకాదివత్ ||

**భావం:-** బంగారమునందు అనేక రకాల ఆభరణములు కల్పించబడినట్లు నిత్యమూ, సర్వ వ్యాపకము, సత్ - చిత్ స్వరూపము అయిన పరమాత్మ యందు అన్ని విధాలైన స్వరూపాలు కల్పించబడినవి.

**10. శ్లో**: యధాకాశో హృషీకేశః | నానోపాధి గతో విభుః |
తద్భేదాద్భిన్న వద్భాతి | తన్నాశే కేవలో భవేత్ ||

**భావం:-** ఆకాశంలాగా సర్వవ్యాపకుడు, శాసకుడు అయిన పరమాత్మ ఉపాధులతో కూడియుండి - ఆ ఉపాధి భేదాలవల్ల అనేకంగా భిన్నంగా తెలుస్తున్నాడు;ఉపాధులను తొలగించి చూస్తే కేవల పరమాత్మ గానే ఉండి పోతున్నాడు.

**11. శ్లో**: నానోపాధి వశాదేవ | జాతి వర్ణాశ్రమాదయః |
ఆత్మన్యారోపితాస్తోయే | రసవర్ణాది భేదవత్ ||

**భావం:-** అనేక ఉపాధుల యొక్క తాదాత్మ్యం కారణంగానే నీటిలో రుచి రంగు మొ||న భేదాలు కలిగినట్లు ఆత్మలో జాతి వర్ణ ఆశ్రమ మొ|| భేదాలు ఆరోపించబడుతున్నాయి.

**12. శ్లో**: పంచీకృత మహాభూత | సంభవం కర్మ సంచితం |
శరీరం సుఖ దుఃఖానాం | భోగాయతన ముచ్యతే ||

**భావం:-** పంచభూతాలు పంచీకరణం చెంది ఈ స్థూల శరీరం తయారై గత జన్మలలోని ప్రారబ్ధ కర్మ ఫలాలననుసరించి సుఖదుఃఖాదులను అనుభవించటానికి క్షేత్రమై యున్నవి.

**13. శ్లో**: పంచప్రాణ మనోబుద్ధి | దశేంద్రియ సమన్వితం |
అపంచీకృత భుతోత్థం | సూక్ష్మాంగం భోగ సాధనం ||

**భావం:-** పంచ ప్రాణాలు, పది ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి - ఇవన్నీ అపంచీకృత పంచభూతాల నుండి వచ్చినవి. ఇవన్నీ కలసి సూక్ష్మశరీరం అవుతున్నది. ఇది అనుభవాలు పొందటానికి సాధనం.

**14. శ్లో**: అనాద్య విద్యా నిర్వాచ్యా | కారణోపాధి రుచ్యతే |
ఉపాధి త్రితయా దన్యం | ఆత్మాన మవధారయేత్ ||

**భావం:-** అనాది, అనిర్వచనీయము ఐన అవిద్యనే కారణశరీరం అంటారు. ఈ స్థూల, సూక్ష్మ, కారణ ఉపాధులు మూడింటికి వేరుగా ఉండేదే ఆత్మ.

**15. శ్లో**: పంచకోశాది యోగేన | తత్తన్మయ ఇవస్థితః |
శుద్ధాత్మానీలవస్త్రాది | యోగేన స్ఫటికోయధా ||

**భావం:-** ఒక స్ఫటికాన్ని నీలవస్త్రంపై ఉంచినందువల్ల అది కూడా నీలవర్ణంగా కనిపిస్తుంది. అలాగే పంచకోశాల తాదాత్మ్యం వల్ల పరిశుద్ధమైన ఆత్మ వాటి గుణాలను తనపై ఆరోపించుకొని వాటిలాగే ఉంటుంది.


Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

**16.** **శ్లో**: వపుస్తుషాదిభి: కోశై: | యుక్తం యుక్త్యావఘాతతః |
ఆత్మానమంతరం శుద్ధం | వివిచ్యాత్ తండులం యధా ||

**భావం:-** పొట్టుతో కూడిన వడ్ల నుండి బియ్యాన్ని వేరు చేసినట్లు పంచకోశాలతో కూడిన జీవభావం నుండి యుక్తి చేత శుద్ధమైన ఆత్మను వేరు చేయాలి.

**17.** **శ్లో**: సదా సర్వగతోప్యాత్మా | న సర్వత్రావభాసతే |
బుద్ధావేవావభాసేత | స్వచ్ఛేషు ప్రతిబింబవత్ ||

**భావం:-** ఆత్మ సర్వవ్యాపి ఐనప్పటికీ అంతటా ప్రాకాశించదు. మలినం లేను అద్దంలోనే ప్రతిబింబం కనిపించినట్లు శుద్ధ బుద్ధియందే ఆత్మ ప్రకాశిస్తుంది.

**18.** **శ్లో**: దేహేంద్రియ మనోబుద్ధి | ప్రకృతిభ్యో విలక్షణం |
తద్వృత్తి సాక్షిణం విద్యాత్ | ఆత్మానం రాజవత్సదా ||

**భావం:-** ప్రకృతిమయమైన దేహేంద్రియ మనోబుద్ధులకు వేరైనదిగాను, వాటి వృత్తులకు సాక్షియైనదిగాను, దేశపాలనలో రాజు వంటి దానిగా ఆత్మను సదా తెలుసుకోవాలి.

**19.** **శ్లో**: వ్యాపృతేష్వింద్రియేష్వాత్మా | వ్యాపారీవా వివేకినాం |
దృశ్యతే భ్రేషదావత్సు | ధావన్నివ యధాశశీ ||

**భావం:-** ఏ ప్రకారంగా మేఘాలు కదులుతుంటే చంద్రుడు పరుగిడుతున్నట్లు ఉంటుందో-అలాగ ఇంద్రియాలు చరిస్తూ ఉంటే అజ్ఞానులు ఆత్మయే చరిస్తున్నట్లుగా భావిస్తారు.

20. **శ్లో**: ఆత్మ చైతన్య మాశ్రిత్య | దేహేంద్రియ మనోధియః |
స్వక్రియార్థేషు వర్తంతే | సూర్యాలోకం యధాజనాః ||

**భావం:-** సూర్యుని వెలుగులో జనులు ఏ ప్రకారంగా వారి వారి పనులు చేసుకుంటారో అలాగే ఆత్మ చైతన్యాన్ని ఆశ్రయించి దేహేంద్రియ మనోబుద్ధులు వాటి వాటి పనులు చేసుకుంటున్నాయి.

21. **శ్లో**: దేహేంద్రియ గుణాన్ కర్మాణ్ | అమలేసచ్చిదాత్మని |
అధ్యస్యంత్య వివేకేన | గగనే నీలతాదివత్ ||

**భావం:-** ఆకాశంలో నీలం మొ||న వర్ణములున్నట్లు ఎలా భ్రమ కలుగుతున్నదో అలాగే శుద్ధమైన సచ్చిదానంద స్వరూప ఆత్మయందు అవివేకం చేత దేహేంద్రియ గుణాలు, కర్మలు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు.

22. **శ్లో**: అజ్ఞానాన్మానసోపాధేః | కర్తృత్వాదీనిచాత్మని |
కల్ప్యంతేంబు గతేచంద్రే | చలనాది యధాం భసః ||

**భావం:-** నీరు చలిస్తుంటే నీటియందు ప్రతిబింబించిన చంద్రుడు చలిస్తున్నాడని అవివేకులు ఎలా భ్రమపడుతున్నారో అలాగే ఆత్మనని తెలియని అజ్ఞానం వల్ల మనస్సు యొక్క కర్తృత్వ భోక్తృత్వాలను ఆత్మయందారోపిస్తున్నారు.

23. శ్లో: రాగేచ్ఛా సుఖదు:ఖాది | బుద్ధౌ సత్యాం ప్రవర్తతే |
సుషుప్తౌ నాస్తి తన్నాశే | తస్మాత్ బుద్ధేస్తు నాత్మనః ||

**భావం :-** రాగము, కోరిక సుఖము, దు:ఖము మొ||నవి బుద్ధి పనిచేస్తున్నంత కాలం సత్యమనిపిస్తుంది. సుషుప్తిలో బుద్ధి నశించటంలో అవి లేకుండా పోతున్నాయి. అందువల్ల అవి బుద్ధి ధర్మాలేగాని ఆత్మ ధర్మాలు కాదు.

24. శ్లో: ప్రకాశో2ర్కస్యతోయస్య | శైత్యగ్నేర్యధోష్ణతా |
స్వభావః సచ్చిదానంద | నిత్యనిర్మలతాత్మనః ||

**భావం :-** సూర్యునికి తేజస్సు (ప్రకాశం), నీటికి చల్లదనం, అగ్నికి వేడి ఎలా సహజమో అలాగే ఆత్మకు ఎప్పుడూ ఉండటం, సర్వం తెలియటం, ఎప్పుడూ ఆనందంగా ఉండటం, శాశ్వతత్వం, శుద్ధత్వం సహజ లక్షణాలు.

25. శ్లో: ఆత్మనః సచ్చిదంశశ్చ | బుద్ధేర్వృత్తిరితిద్వయం |
సంయోజ్యచావివేకేన | జానామీతి ప్రవర్తతే ||



Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

**భావం :-** ఆత్మ యొక్క సత్ చిత్ అంశ బుద్ధి యొక్క వృత్తి అనే రెండూ కలసి అజ్ఞానం చేత నేను తెలుసుకొనుచున్నాను అనే భావనను కలిగిస్తున్నాయి.

**26. శ్లో:** ఆత్మనో విక్రియానాస్తి | బుద్ధేర్బోధోన జాత్వితి |
జీవః సర్వమలం జ్ఞాత్వా | జ్ఞాతాద్రష్టేతి ముహ్యతి ||

**భావం :-** ఆత్మ ఏ పనీ చేయదు. బుద్ధికి స్వయంగా తెలుసుకొనే శక్తి లేదు. ఐనప్పటికీ భ్రమలో ఉన్న జీవుడు నేను తెలుసుకుంటున్నాను, చూస్తున్నాను అంటున్నాడు.

**27. శ్లో:** రజ్జు సర్పవదాత్మానం | జీవం జ్ఞాత్వా భయం వహేత్ |
నాహం జీవః పరాత్మేతి | జ్ఞాతశ్చే న్నిర్భయోభవేత్ ||

**భావం :-** త్రాడును పాముగా భ్రమించినవాడు భయకంపితుడైనట్లు ఆత్మను జీవుడుగా భ్రమ పడటం వల్లనే భయాలకు, బాధలకు లోనౌతున్నాడు. నేను జీవున్ని కాదు, పరమాత్మనే అని తెలుసుకున్నవాడు భయంలేను వాడౌతాడు.

**28. శ్లో:** ఆత్మావభాస యత్యేకః | బుద్ధ్యా దీనీంద్రి యాణ్యపి |
దీపోఘటాదివత్ స్వాత్మా | జడైస్తైర్నావభాసతే ||

**భావం :-** ఒక దీపం కుండ మొ||న జడ వస్తువులను ప్రకాశింపజేసినట్లు ఆత్మ ఒక్కటే బుద్ధి మొ||న ఇంద్రియాలను ప్రకాశింపజేస్తున్నది. ఇంద్రియాలు జడం గనుక అవి తమకు తాముగా ప్రకాశించలేవు.

**29. శ్లో**: స్వబోధే నాన్య బోధేచ్చా | బోధ రూపత యాత్మనః |
నదీపస్యాన్యదీపేచ్చా | యధా స్వాత్మాప్రకాశతే ||

**భావం :-** వెలుగుతున్న దీపాన్ని చూడటానికి వేరొక దీపం అవసరం లేదు. అలాగే జ్ఞాన స్వరూప ఆత్మను తెలుసుకొనుటకు వేరొక జ్ఞానం అవసరం లేదు.

**30. శ్లో**: నిశిధ్య నిఖిలో పాధీన్ | నేతి నేతీతి వాక్యతః |
విద్యాదైక్యం మహావాక్యై | :జీవాత్మ పరమాత్మనో : ||

**భావం :-** ఇది కాదు, ఇది కాదు అనే వాక్యాల ద్వారా అన్ని ఉపాధులను త్రోసి వేసి, జీవాత్మ పరమాత్మల యొక్క ఏకత్వాన్ని మహావాక్యాల విచారణ ద్వారా గ్రహించాలి.

**31. శ్లో**: అవిద్యకం శరీరాది | దృశ్యం బుద్బుదవత్క్షరం |
ఏతద్విలక్షణం విద్యాత్ | అహం బ్రహ్మేతి నిర్మలం ||

**భావం** :- శరీర మనోబుద్ధులన్నీ దృశ్యం; అజ్ఞానం చేత కల్పించాబడినవి; నీటి బుడగలవలె నశించిపోయేవి. వీటికి వేరుగా నేను పరిశుద్ధమైన బ్రహ్మమును అని తెలుసుకో.

**32. శ్లో**: దేహాన్యత్వాన్నమే జన్మ | జరాకార్శ్యలయాదయః |
శబ్దాది విషయై: సంగో | నిరింద్రియ తయానచ ||

**భావం** :- ఈ దేహము కన్న నేను వేరైన వాణ్ని గనుక నాకు పుట్టుక లేదు; ముసలితనం లేదు; మరణం లేదు. ఇంద్రియాలకన్న వేరైనా వాణ్ని గనుక శబ్దాది విషయాలతో నాకు సంగభావం లేదు.

**33. శ్లో**: అమనస్త్వాన్నమే దు:ఖ | రాగ ద్వేష భయాదయః |
అప్రాణోహ్యమనః శుభ్ర | ఇత్యాదిశృతి శాసనాత్ ||

**భావం** :- నేను మనస్సును కాదు కనుక నాకు దు:ఖము, రాగ ద్వేషాలు, భయము మొ||వి లేవు. ప్రాణము, మనస్సు లేనందువల్ల పరిశుద్ధుడనని శ్రుతులు శాసించి చెబుతున్నాయి.

**34. శ్లో**: నిర్గుణో నిష్క్రియో నిత్యో | నిర్వికల్పో నిరంజనః |
నిర్వికారో నిరాకారో | నిత్యముక్తో 2స్మి నిర్మలః ||

**భావం :-** నేను నిర్గుణుడను, ఏ కర్మలు చేయనివాడను, నిత్యుడను, నిర్వికల్పుడను, నిరంజనుడను, వికారాలు లేనివాడను, ఆకారం లేనివాడను, నిత్యముక్తుడను, నిర్మలుడను.

**35. శ్లో:** అహమాకాశవత్సర్వం | బహిరంతర్గతోఽచ్యుతః |
సదాసర్వసమస్సిద్ధో | నిస్సంగో నిర్మలోచలః ||

**భావం :-** నేను ఆకాశం లాగా బయట లోపల అంతటా వ్యాపించియున్నాను. నేను చ్యుతి లేనివాడను. నేను ఎల్లప్పుడూ, అన్నింటా సమంగా ఉండేవాణ్ణి. అప్పుడప్పుడూ వస్తూ పోతూ ఉండేవాణ్ణి కాదు. నిస్సంగుడను; నిర్మలుడను, అచలుడను.

**36. శ్లో:** నిత్య శుద్ధ విముక్తైకం | అఖండానంద మద్వయం |
సత్యం జ్ఞానమనంతం యత్ | పరం బ్రహ్మాహ మేవతత్ ||

**భావం :-** సత్యం జ్ఞానం అనంతం అను లక్షణాలు గల నిత్య, శుద్ధ, ముక్త, ఏక, అఖండ, ఆనంద, అద్వయ, పర బ్రహ్మము ఏది కలదో అది నేనే.

**37. శ్లో:** ఏవం నిరంతరభ్యస్తా | బ్రహ్మైవాస్మీతి వాసనా |
హరత్య విద్యా విక్షేపాన్ | రోగానివ రసాయనం ||

**భావం** :- 'బ్రహ్మమునే నేను' అని నిరంతరం అభ్యాసం చేయ్యటం వల్ల ఆ వాసనా ప్రభావం ఔషధం రోగాన్ని నిర్మూలించనట్లుగ అవిద్యను, అవిద్య వల్ల కలిగే విక్షేపాన్ని (భ్రమను) నిర్మూలించి వేస్తుంది.

**38. శ్లో**: వివిక్త దేశ ఆసీనో |విరాగో విజితేంద్రియః |

భావయే దేక మాత్మానం |తమనంత మనన్యధీ||

**భావం** :- ఏకాంత ప్రదేశంలో కూర్చొని వైరాగ్యంతో ,ఇంద్రియ నిగ్రహంతో అద్వాయము , అనంతము అయిన ఆత్మను గురించి అనన్య చిత్తంతో ధ్యానించాలి.

**39. శ్లో**: ఆత్మన్యేవాఖిలం దృశ్యం |ప్రవిలాప్యధియాసుధీ| :

భావయే దేకమాత్మానం |నిర్మలాకాశ వత్సదా ||

**భావం:-** బుద్ధిమంతుడు సమస్త దృశ్య ప్రపంచాన్ని బుద్ధి చేత ఆత్మ యందు లయింపజేసి నిర్మల ఆకాశంలాగా ఏకమైన ఆత్మ నిర్లిప్తమని భావించాలి. (ధ్యానించాలి)

**40. శ్లో**: రూపవర్ణాదికం సర్వం |విహాయ పరమార్ధవిత్ |

పరిపూర్ణ చిదానంద |స్వరుపేణా వతిష్టతే ||

**భావం** :- నామ రూపాలను తొలిగించి చూసే నేర్పుగలిగి పరమార్థమును గ్రహించిన వాడే సచ్చిదానంద స్వరూప ఆత్మగా-బ్రహ్మముగా -ముక్తుడుగా-ఆనంద స్వరూపుడుగా ఉంటాడు.

**41. శ్లో**: జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయ భేదః |పరేనాత్మని విద్యతే |
చిదానందైక రూపత్వాత్ |దీప్యతే స్వయమేవతత్ ||

**భావం** :- పరమాత్మయందు జ్ఞాత ,జ్ఞానం ,జ్ఞేయం అనే భేదాలు లేవు. చిదానంద స్వరూపం గనుక స్వయంగానే ఆత్మ ప్రకాశిస్తుంది.

**42. శ్లో**: ఏవమాత్మారణౌ ధ్యాన |మధనే సతతం కృతే |
ఉదితావగతిర్ జ్వాలా |సర్వా జ్ఞానేం ధనం దహేత్ ||

**భావం** :- ఈ ప్రకారంగా ఆత్మయనెడి అరణిలో నిరంతరం ధ్యాన మధనం సాగిస్తుంటే జనించే అగ్నిలో అజ్ఞానమనే సమస్త ఇంధనం దహించబడుతుంది

**43. శ్లో**: అరుణేనేవ బోధేన |పూర్వం సంతమసే హృతే |
తత ఆవిర్భ వేదాత్మా |స్వయమేవాంశు మానివ ||

**భావం:-** అరుణ కిరణముల చేత అంత వరకు ఉన్న చీకటి నశించి పోగా సూర్యుడు స్వయంగా ఆవిర్భవించినట్లు జ్ఞాన మధనంతో అంత వరకు ఉన్న అజ్ఞానం తొలగిపోగా స్వయంగా ఆత్మ ప్రకాశిస్తుంది.

**44. శ్లో**: ఆత్మాతు సతతం ప్రాప్తో 2 |ప్య ప్రాప్త వద విద్యయా |
తన్నాశే ప్రాప్త వద్భాతి |స్వకంఠా భరణం యదా ||

**భావం:-** ఆత్మ నిజంగా ఎల్లప్పుడూ పొందబడే ఉన్నా అజ్ఞానం వల్ల పొందబడనట్లుగా ఉన్నది. అజ్ఞానం నశించిపోతే కంఠమునందే ఉన్నా పోయిందనుకున్న గొలుసు దొరికినట్లు ఆత్మ ప్రాప్తించినట్లు భాసిస్తుంది.

**45. శ్లో**: స్థాణౌ పురుషవద్ భ్రాంత్యా |కృతాబ్రహ్మణి జీవతా |
జీవస్య తాత్త్వి కేరూపే |తస్మిన్ దృష్టే నివర్తతే ||

**భావం:** -చెట్టు మొద్దు భూతము వలె కనిపించినట్లు భ్రాంతి చేత బ్రహ్మమే జీవుడుగా కనిపిస్తున్నాడు. జీవుని యొక్క నిజ స్వరూపాన్ని తెలుసుకున్నప్పుడు అజ్ఞానం వల్ల కలిగిన జీవభావం తొలగిపోతుంది.

**46. శ్లో**: తత్వ స్వరూపానుభవాత్ |ఉత్పన్నం జ్ఞాన మంజసా |
అహం మమేతిచా జ్ఞానం |బాధతే దిగ్భ్రమాదివత్ ||



Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

**భావం:-** ఆత్మ స్వరూపాన్ని యదార్ధంగా తెలుసుకోవటం వల్ల కలిగిన జ్ఞానం చేత నేను, నాది అనే అజ్ఞానం దిక్కులు తెలియని భ్రమ తొలగిపోయినట్లు తొలగిపోతుంది.

**47. శ్లో**: సమ్యక్ విజ్ఞానవాన్ యోగీ |స్వాత్మన్యేవాఖిలం జగత్ |
ఏకంచ సర్వమాత్మానం |ఈక్షతే జ్ఞానచక్షుషా ||

**భావం:-** పరిపూర్ణ ఆత్మ జ్ఞానం కలిగిన యోగి సమస్త జగత్తు తనయందే ఉన్నట్లు; సర్వము ఏకమైన ఆత్మా గాను; తన జ్ఞాన నేత్రంతో చూస్తాడు.

**48. శ్లో**: ఆత్మై వేదం జగత్సర్వం |ఆత్మనో2న్యన్న కించన |
మృదోయద్వద్ఘటాదీని |స్వాత్మానం సర్వమీక్ష్యతే ||

**భావం:-** కుండలు మొదలైనవన్నీ మట్టి తప్ప మరేమీ కాదు. అలాగే ఈ సమస్త జగత్తు ఆత్మ తప్ప మరేమీ కాదు. ఆత్మ కన్నా వేరుగా కొంచెం కుడా ఏమీ లేదు. ఇక్కడ చుడబడేదంతా ఆత్మయే .

**49. శ్లో**: జీవన్ముక్తస్తు తద్విద్వాత్ | పుర్వోపాధి గుణాంస్త్యజేత్ |
సచ్చిదానంద రూపత్వాత్ | భవేత్ భ్రమర కీటవత్ ||

**భావం:-** జీవభావం నుండి విడుదల పొందిన విద్వాంసుడు - పూర్వపు నిరంతర బ్రహ్మచింతనతో బ్రహ్మమే అవుతున్నాడు.

**50. శ్లో**: తీర్త్వా మోహార్ణవం హత్వా | రాగద్వేషాది రాక్షసాన్ |
యోగీ శాంతి సమాయుక్తః | ఆత్మారామోవిరాజితే ||

**భావం:-** రాగ ద్వేషాలనే రాక్షసులను వధించి, మోహమనే సాగరాన్ని జ్ఞానయోగి శాంతితో కూడినవాడై, ఆత్మారాముడిగా (మోక్ష స్వరూపుడిగా) విరాజిల్లుతాడు.

**51. శ్లో**: బాహ్యా నిత్య సుఖా సక్తిం | హిత్వా2త్మ సుఖ నిర్వృతః |
ఘటస్థ దీపవత్ స్వస్థః | స్వాంతరేవ ప్రకాశతే ||

**భావం:-** బాహ్య ప్రపంచంలోని అనిత్యమైన విషయాలందలి ఆసక్తిని విడిచిపెట్టి, ఆత్మానందములోనే నిలిచిన ఆత్మజ్ఞాని కుండయందలి దీపం లాగా తనలోనే ప్రకాశిస్తూ ఉంటాడు.

**52. శ్లో**: ఉపాధిస్థో2పి తద్ధర్మై: | అలిప్తోవ్యోమవన్ముని: |
సర్వ విన్మూఢ వత్తిష్టేత్ | ఆసక్తో వాయువచ్చరేత్ ||

**భావం:-** ఉపాధులతో కూడి ఉన్నప్పటికీ ఆత్మజ్ఞాని ఆకాశం లాగా ఆ ఉపాధి ధర్మాలకు అంటకుండా ఉంటాడు. అన్నీ తెలిసినా మూడునివలే ఉంటాడు. వాయువులాగా దేనితోనూ సంగభావం లేకుండా సంచరిస్తుంటాడు.

**53. శ్లో**: ఉపాధివిలయాద్విష్ణౌ |నిర్విశేషం విశేన్మునిః |
జలేజలం వియద్వ్యోమ్ని |తెజస్తేజసివాయధా: ||

**భావం:-** జలం జలంలోను, ఆకాశం ఆకాశంలోను, అగ్ని అగ్నిలోను కలిసిపోయినట్లుగ ఉపాధులు నశించిన ఆత్మజ్ఞాని విష్ణువు (సర్వ వ్యాపకపరమాత్మ) యందు పూర్తిగ కలిసిపోతాడు.

**54. శ్లో**: యల్లాభాన్నా పరోలాభో | యత్ సుఖాన్నా పరం సుఖం |
యజ్ఞానాన్నా పరంజ్ఞానం | తద్ బ్రహ్మేత్యవ ధారయేత్ ||

**భావం:-** ఏది లభిస్తే అంతకన్న గొప్ప లాభం మరొకటి లేదో; ఏ సుఖాన్ని పొందితే అంతకన్న గొప్ప సుఖం మరొకటి లేదో; ఏ జ్ఞానాన్ని పొందితే అంతకన్న గొప్ప జ్ఞానం మరొకటి లేదో అది బ్రహ్మమేనని చక్కగా ధ్యానించు; సదా విచారణ చెయ్యి.

**55. శ్లో**: యత్ దృష్ట్వా నాపరం దృశ్యం | యత్ భూత్వాన పునర్భవః |
యత్ జ్ఞాత్వా నా పరం జ్ఞేయం | తత్ బ్రహ్మేత్యవ ధారయత్ ||

**భావం:-**దేనిని చూచిన తర్వాత ఇక చూడవలసినది మరొకటి లేదో; దేనిని అనుభవించిన తర్వాత ఇక మళ్ళీ పుట్టుక అనేది ఉండదో; దేనిని తెలుసుకున్న తర్వాత ఇక తెలుసుకోదగినది మరొకటి లేదో; అదే బ్రహ్మము అని తెలుసుకో.

**56. శ్లో:** తిర్య గూర్ధ్వ మధః పూర్ణం | సచ్చిదానంద మద్వయం |
అనంతం నిత్యమేకంయత్ | తద్ బ్రహ్మేత్యవ ధారయేత్ ||

**భావం:-** పైన క్రింద అన్ని దిక్కులా నిండియున్న; అనంతము, నిత్యమూ, ఏకము, అద్వయము అయిన సచ్చిదానంద స్వరూపం ఏది కలదో అది బ్రహ్మమేనని తెలుసుకో.

**57. శ్లో:** అతద్ వ్యావృత్తిరూపేణ | వేదాంతైర్లక్ష్యతేద్వయం |
అఖండానందమేకంయత్ | తద్ బ్రహ్మేత్యవ ధారయేత్ ||

**భావం:-** వేదాంతమునకు పరమావధియై, ఏకము, నాశరహితము, అఖండ ఆనందస్వరూపము అయినది ఏది కలదో దానిని ఇది కాదు, ఇది కాదు అని తొలగించి చూడటం ద్వారా బ్రహ్మము అని తెలుసుకో.

**58. శ్లో:** అఖండానంద రూపస్య | తస్యానందలవాశ్రితాః |
బ్రహ్మద్యా స్తారతమ్యేన | భావంత్యానందినోఖిలాః ||

**భావం:-** బ్రహ్మానుభూతి ద్వారా పొందిన అఖండమైన ఆనందంలో స్వల్పమైన ఆనందాన్ని మాత్రమే బ్రహ్మాది దేవతలు పొందుతున్నారు.

**59. శ్లో:** తద్యుక్త మఖిలం వస్తు | వ్యవహారస్త దాన్వితః |
తస్మాత్సర్వగతం బ్రహ్మ | క్షీరే సర్పరి వాఖిలే ||

**భావం:-** సమస్త వస్తువులయందు బ్రహ్మమే వ్యాపించియున్నది. దానివల్లనే అన్ని పనులు జరిగిపోతున్నాయి. కనుక పాలయందు వెన్నలాగా బ్రహ్మము సర్వవ్యాపకమై యున్నది.

**60.** **శ్లో:** అనణ్వ స్థూల మహ్రస్వం |అదీర్ఘ మజమవ్యయం |
అరూప గుణవర్ణాఖ్యాం |తద్ బ్రహ్మేత్య వధారయేత్ ||

**భావం:-** స్థూల సుక్ష్మములు కానిది, పొడుగు పొట్టి కానిది, పుట్టుక నాశనం లేనిది, రూపం గుణం వర్ణం పేరు లేనిది, ఏది కలదో అదియే బ్రహ్మము అని తెలుసుకో.

**61.** **శ్లో:** యద్భాసా భాస్యతే2ర్కాది | భాస్యైర్యత్తున భాస్యతే |
యేన సర్వమిదం భాతి | తద్బ్రహ్మేత్యవ ధారయేత్ ||

**భావం:-** దేని ప్రకాశమువలన సూర్యచంద్రాదులు ప్రకాశించుచున్నారో ,ఏ సూర్యచంద్రాదుల చేత ఏది నిజంగా ప్రకాశించటం లేదో, దేనిచేత ఈ సమస్త జగత్తు ప్రకాశిస్తున్నదో అదే బ్రహ్మము అని తెలుసుకో.

**62.** **శ్లో:** స్వయ మంతర్బహి ర్వ్యాప్య |భాసయన్న ఖిలం జగత్ |
బ్రహ్మ ప్రకాశతే వహ్ని | ప్రతప్తాయస పిండవత్ ||

**భావం:-** ఎర్రగా కాలిన ఇనుప గుండులో అగ్ని ఎలా వ్యాపించి ప్రకాశిస్తున్నదో అలాగే బ్రహ్మము సమస్త జగత్తుకు లోపల బయట అంతటా వ్యాపించి స్వయంగా ప్రకాశిస్తున్నది.

**63. శ్లో**: జగద్విలక్షణం బ్రహ్మ బ్రాహ్మణో 2న్యన్న కించన |
బ్రహ్మాన్యద్భాతి చే న్మిథ్యా యథా మరు మరీచికాః ||

**భావం:-** జగత్తుకు విలక్షణమైనది బ్రహ్మము .బ్రహ్మము కన్న వేరుగా కొంచెం కూడా ఏమీ లేదు .బ్రహ్మము కన్న అన్యంగా ఏదైనా గోచరించితే ,ఎడారిలోని ఎండమావులలాగా మిధ్యయే.

**64. శ్లో**: దృశ్యతే శ్రూయతే యద్వత్ బ్రహ్మణో2న్యన్న తద్భవేత్ |
తత్వ జ్ఞానాచ్చ తద్బ్రహ్మ సచ్చిదానంద మద్వయమ్ ||

**భావం:-** చూడబడే ,వినబడేదంతా ఏది ఏది ఉన్నదో -అది బ్రహ్మము కన్న అన్యమైనది కాదు .తత్త్వ జ్ఞానము వల్ల -ఆత్మ జ్ఞానము వల్ల -జ్ఞానానుభూతి వల్ల -ఆ బ్రహ్మము సచ్చిదానందము ,అద్వయము అని అనుభవానికొస్తుంది.

**65. శ్లో**: సర్వగం సచ్చిదాత్మానం జ్ఞాన చక్షుర్ని రీక్షతే |
అజ్ఞాన చక్షుర్నే క్షేత భాస్వంతం భాను మంధవత్ ||


Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

**భావం:-** సర్వవ్యాపకమై సత్ చిత్ స్వరూపమైన ఆత్మను ,జ్ఞాన నేత్రముల ద్వారానే చూడ వీలవుతుంది .అజ్ఞానంతో కూడిన నేత్రములతో చూడ వీలుపడదు .ప్రకాశిస్తున్న సూర్యుని అంధుడు చూడలేనట్లుగ -

**66. శ్లో**: శ్రవనాదిభి రుద్దీప్త |జ్ఞానాగ్ని పరితాపితః |
జీవస్సర్వమలాన్ముక్త | స్స్వర్ణవ ద్యోతతే స్వయమ్ ||

**భావం:-** శ్రవణము మొ ||న సాధనల వల్ల ప్రజ్వలించబడిన జ్ఞానమనే అగ్నియందు కాల్చబడి ,అన్ని మలినాల నుండి విడువబడి బంగారం లాగా స్వయంగా ప్రకాశిస్తాడు.

**67. శ్లో**: హ్రుదాకాశోదితో హ్యాత్మా బోధభానుస్తమో2పహృత్ |
సర్వవ్యాపీ సర్వాధారీ భాతి భాసయతే2ఖిలమ్ ||

**భావం:-** హృదయాకాశంలో ఉదయించిన ఆత్మయే జ్ఞాన సూర్యుడై చీకటిని పారద్రోలి సర్వవ్యాపియై, సర్వానికి ఆధారమై ప్రకాశిస్తుంది. సర్వాన్ని ప్రకాశింపజేస్తుంది.

**68. శ్లో**: దిగ్దేశకాలాద్యనపేక్ష్య సర్వగం
శీతాది హ్రున్నిత్య సుఖం నిరంజనమ్ |
య స్స్వాత్మ తీర్థం భజతే వినిష్క్రియః
స సర్వ విత్సర్వగతో 2మృతో భవేత్ ||



Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

**భావం:-** సర్వకర్మలను విడిచిపెట్టి ,దేశకాలాదులను విడిచిపెట్టి ,శీతోష్ణాది ద్వంద్వములను వీడి సదానందము ,నిర్మలము ,సర్వవ్యాపియు అగు బ్రహ్మమునే ఎవడు తన హృదయమనే పవిత్ర స్థలంలో ధ్యానిస్తూ ఉంటాడో అతడే సర్వజ్ఞుడు సర్వవ్యాపి అమరుడు ఔతాడు.